అగ్నిపథ్ పథకంలో అగ్నివీర్‌వాయు పోస్టుల భర్తీకి భారతీయ వాయుసేన ప్రకటన వెలువరించింది. ఇంటర్మీడియట్ విద్యార్హతతో దరఖాస్తు చేసుకోవచ్చు. మహిళలూ అర్హులే. పరీక్ష, ఫిజికల్, మెడికల్ టెస్టులతో నియామకాలు చేపడతారు. ఎంపికైనవారు నాలుగేళ్లు సేవలందించవచ్చు. ఆపై వీరిలో 25 శాతం మందికి శాశ్వత ఉద్యోగానికి అవకాశం ఇస్తారు. మిగిలినవారు సర్టిఫికెట్, ఆర్థిక ప్రోత్సాహకాలతో వైదొలగుతారు.

అవుతారా.. అగ్నివీరులు?

యువతకు వాయుసేన ఆహ్వానం

ఎయిర్ ఫోర్స్ ఏడాదికి రెండుసార్లు అగ్నివీర్ వాయు పోస్టులకు ప్రకటన విడుదల చేస్తోంది. తాజా నోటిఫికేషన్ 2024(1) ఇన్‌టేక్‌కు చెందింది. అగ్నివీర్‌వాయులో సైన్స్, నాన్ సైన్స్ విభాగాల్లో పోస్టులు ఉన్నాయి. సైన్స్ విభాగంలో దరఖాస్తు చేసుకున్నవారు నాన్ సైన్స్ ఖాళీలకూ పోటీ పడవచ్చు. ఇందుకోసం ప్రత్యేక పరీక్ష నిర్వహిస్తారు.

సైన్స్ విభాగం: ఇంటర్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్ సబ్జెక్టులతో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. లేదా నిర్దేశిత బ్రాంచీల్లో మూడేళ్ల డిప్లొమా కోర్సు 50 శాతం మార్కులతో పూర్తిచేయాలి. లేదా ఫిజిక్స్, మ్యాథ్స్ సబ్జెక్టులతో రెండేళ్ల ఒకేషనల్ కోర్సు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఏ విద్యార్హతతో దరఖాస్తు చేసుకున్నప్పటికీ పది/ఇంటర్/డిప్లొమా/ఒకేషనల్ ఎందులోనైనా ఇంగ్లిష్‌లో 50 శాతం మార్కులు తప్పనిసరి.

నాన్ సైన్స్ విభాగం: ఏదైనా గ్రూపుతో ఇంటర్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా రెండేళ్ల ఒకేషనల్ కోర్సులో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఏ అర్హతతో దరఖాస్తు చేసుకున్నప్పటికీ పది/ఇంటర్/ఒకేషనల్ ఇంగ్లిష్‌లో 50 శాతం మార్కులు పొందాలి.

ఎత్తు: అన్ని విభాగాలకూ పురుషులు 152.5 సెం.మీ. మహిళలు 152 సెం.మీ. ఉండాలి. ఎత్తుకు తగ్గ బరువు అవసరం. ఊపిరి పీల్చినప్పుడు, వదిలినప్పుడు 5 సెం.మీ. వ్యత్యాసం తప్పనిసరి.

ఎంపిక: మూడు దశల్లో నిర్వహించే వివిధ పరీక్షలతో నియామకాలు చేపడతారు.

ప్రోత్సాహకాలు

అగ్నివీర్‌వాయులో అవకాశం వచ్చినవారికి తొలి ఏడాది ప్రతి నెలా రూ.30,000 చెల్లిస్తారు. రెండో సంవత్సరం నెలకు రూ.33,000 వేతనం ఉంటుంది. మూడో ఏడాది రూ.36,500 అందుతుంది. నాలుగో సంవత్సరం రూ.40,000 ప్రతి నెలా చెల్లిస్తారు. వార్షిక సెలవులు 30 ఉంటాయి. ఆరోగ్య సమస్యను బట్టి సిక్ లీవ్ కేటాయిస్తారు. నాలుగేళ్ల సర్వీస్‌లో ఉన్నప్పుడు రిస్క్ అండ్ హార్డ్‌షిప్, రేషన్, డ్రెస్, ట్రావెల్ అలవెన్సులు అందిస్తారు. నాలుగేళ్లపాటు రూ.48 లక్షలకు లైఫ్ ఇన్సూరెన్స్ కవర్ వర్తిస్తుంది. నాలుగేళ్ల సేవలకుగానూ వారు పని చేసిన విభాగాన్ని అనుసరించి అగ్నివీర్‌వాయు స్కిల్ సర్టిఫికెట్ అందుతుంది. వీరికి పింఛను, గ్రాట్యుటీ, కరవు భత్యం, మిలటరీ సర్వీస్ పే (ఎంఎస్‌పీ), ఎక్స్ సర్వీస్‌మెన్ హోదా వర్తించవు. ప్రొవిడెంట్ ఫండ్ (పీఎఫ్) ఉండదు.

సేవానిధి

ప్రతి నెలా అందుకునే మొత్తంలో 30 శాతం కార్పస్ ఫండ్‌కి జమ చేస్తారు. అంటే మొదటి ఏడాది ప్రతి నెలా పొందే రూ.30,000 నుంచి రూ.9000 మినహాయిస్తారు. అగ్నివీర్‌వాయు చేతికి రూ.21,000 అందుతుంది. రెండో ఏడాది రూ.23,100 వేతనం అందుతుంది. రూ.9900 నిధిలో జమ అవుతుంది. మూడో ఏడాది రూ.25,550 చేతికి వస్తుంది. రూ.10,950 నిధికి వెళ్తుంది. ఇలా నాలుగో ఏడాదికి వీరునికి రూ.28,000, నిధికి రూ.12,000 వెళ్తాయి. మొత్తం నాలుగేళ్ల వ్యవధికి గానూ సేవానిధిలో రూ.5.02 లక్షలు అగ్నివీరుని నుంచి జమవుతుంది. అంతే మొత్తాన్ని ప్రభుత్వమూ జత చేస్తుంది. రెండూ కలిపి రూ.10.04 లక్షలవుతాయి. దీనికి వడ్డీని జతచేసి, అగ్నివీర్‌వాయుకి అందిస్తారు.

నాలుగేళ్ల సేవలు అనంతరం శాశ్వత ఉద్యోగంలోకి అవకాశం రానివారికి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్/ఆంత్రప్రెన్యూర్‌షిప్ నిమిత్తం బ్యాంకుల నుంచి రుణాలు మంజూరయ్యేలా ఏర్పాట్లు చేస్తారు. కార్పొరేట్ సంస్థల్లోనూ అవకాశాలు ఉంటాయి. ఇప్పటికే కొన్ని సంస్థలు తమ నియామకాల్లో ప్రాధాన్యమిస్తాయని ప్రకటించాయి. నాలుగేళ్ల సర్వీస్ మధ్యలో కావాలంటే వైదొలగొచ్చు. అలాంటి సందర్భంలో వేతనం నుంచి జమ అయిన మొత్తాన్నే అగ్నివీర్‌వాయుకి అందిస్తారు. ప్రభుత్వ ఆర్థిక ప్రోత్సాహం దక్కదు.

ఉద్యోగంలోకి...

నాలుగేళ్ల వ్యవధి పూర్తిచేసుకున్న అగ్నివీర్‌వాయు ఒక్కో బ్యాచ్ నుంచి గరిష్ఠంగా 25 శాతం మందిని ఎయిర్‌ఫోర్స్‌లో శాశ్వత ఉద్యోగంలోకి తీసుకుంటారు. ఇందుకోసం నాలుగేళ్ల వ్యవధిలో చూపిన ప్రతిభ, సంస్థ అవసరాలు ప్రామాణికంగా తీసుకుంటారు. సైన్స్ విభాగంలో అవకాశం వచ్చిన వారు గ్రూప్-ఎక్స్ (ఫిట్టర్) విధులు నిర్వర్తిస్తారు. వీరికి మొదటి నెల నుంచే రూ.33,100 మూలవేతనం అందుతుంది. నాన్ సైన్స్ అభ్యర్థులు గ్రూప్ వై(టెక్నీషియన్) సేవలు అందిస్తారు. వీరికి రూ.26,900 మూలవేతనం చెల్లిస్తారు. ఈ రెండు ట్రేడులవారికీ డీఏ, హెచ్ఆర్ఎ, ఇతర అలవెన్సులు అందుతాయి. ఎక్స్ ట్రేడ్‌ల్లోనివారు మొదటి నెల నుంచే రూ.యాభై వేలకు పైగా, వై ట్రేడుల్లో చేరినవాళ్లు సుమారు రూ.45,000 వేతనం అందుకోవచ్చు. విధుల్లో కొనసాగినవారు భవిష్యత్తులో పదోన్నతుల ద్వారా మాస్టర్ వారెంట్ ఆఫీసర్ (ఎండబ్ల్యూవో) స్థాయికి చేరుకోవచ్చు. అలాగే సర్వీసులో కొనసాగుతూ కొన్ని పరీక్షల్లో అర్హతలు సాధించినవారు కమిషన్డ్ ఆఫీసర్లూ కావచ్చు. ఉద్యోగం చేస్తూనే నిర్ణీత వ్యవధితో ఉన్నత విద్య కొనసాగించడానికీ అనుమతిస్తారు. పదవీ విరమణ వయసు వరకు ఉద్యోగంలో కొనసాగవచ్చు. అనంతరం పింఛను, ఇతర సౌకర్యాలు వీరికి దక్కుతాయి.

ముఖ్య సమాచారం

వయసు: జూన్ 27, 2003 - డిసెంబరు 27, 2006 మధ్య జన్మించిన వారు అర్హులు
ఆన్‌లైన్ దరఖాస్తులు: జులై 27 నుంచి ఆగస్టు 17 వరకు స్వీకరిస్తారు.
పరీక్ష ఫీజు: రూ.250.
ఆన్‌లైన్ పరీక్షలు: అక్టోబరు 13 నుంచి ప్రారంభమవుతాయి.
వెబ్‌సైట్: https://agnipathvayu.cdac.in/
గమనిక: నోటిఫికేషన్‌లో అడాప్టబిలిటీ టెస్టు-1 పేర్కొన్నప్పటికీ దాన్ని తొలగిస్తున్నట్లు ఎయిర్ ఫోర్స్ వెబ్‌సైట్ ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నారు. అడాప్టబిలిటీ టెస్టు-2 యథాతథంగా ఉంటుంది.

ఈ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలో వస్తాయి. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. సైన్స్ సబ్జెక్టులకు పరీక్ష వ్యవధి ఒక గంట. ఇంగ్లిష్, మ్యాథ్స్, ఫిజిక్స్‌ల నుంచి ప్రశ్నలు అడుగుతారు. నాన్ సైన్స్ వారికి పరీక్ష వ్యవధి 45 నిమిషాలు. ఇంగ్లిష్, రీజనింగ్ అండ్ జనరల్ అవేర్‌నెస్ అంశాల్లో ప్రశ్నలుంటాయి. సైన్స్, నాన్ సైన్స్ రెండింటికీ దరఖాస్తు చేసుకున్నవారికి పరీక్ష 85 నిమిషాలు ఉంటుంది. ఇంగ్లిష్, మ్యాథ్స్, ఫిజిక్స్, రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్‌ల నుంచి ప్రశ్నలు వస్తాయి. అన్ని పరీక్షల్లోనూ ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. అలాగే తప్పుగా గుర్తించిన ప్రతి జవాబుకూ పావు మార్కు తగ్గిస్తారు. అన్ని ప్రశ్నపత్రాల్లోనూ ఇంగ్లిష్, మ్యాథ్స్, ఫిజిక్స్ ప్రశ్నలు సీబీఎస్ఈ 10+2 సిలబస్ నుంచే వస్తాయి. ఎంచుకున్న పరీక్షను బట్టి ఇంగ్లిష్ 20, ఫిజిక్స్ 25, మ్యాథ్స్ 25, రీజనింగ్ అండ్ జనరల్ అవేర్‌నెస్ 30 ప్రశ్నలు ఉంటాయి.

సన్నద్ధత.. ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాలు బాగా చదివి, వీలైనన్ని మాదిరి ప్రశ్నలు సాధన చేసినవారు పరీక్షను సులువుగా ఎదుర్కోగలరు. మ్యాథ్స్, ఫిజిక్స్ విభాగాల్లో ప్రశ్నలకు ఎంసెట్ స్థాయిలో సన్నద్ధమైతే సరిపోతుంది. ఇంటర్మీడియట్ ఇంగ్లిష్ పాఠ్యపుస్తకాల్లోని వ్యాకరణాంశాలపై దృష్టిపెడితే ఆ విభాగంలోనూ మెరుగైన స్కోరు పొందవచ్చు. రీజనింగ్ విభాగంలో ప్రశ్నలు మరీ లోతుగా ఉండవు. మాదిరి ప్రశ్నలు సాధన చేసి, మెరుగైన మార్కులు పొందవచ్చు. జనరల్ అవేర్‌నెస్ ప్రశ్నలకు.. ఇటీవలి కాలంలో రక్షణ విభాగంలో చోటు చేసుకున్న కీలక పరిణామాలకు ప్రాధాన్యమివ్వాలి. క్రీడలు, అవార్డులు, విజేతలు, పుస్తకాలు, రచయితలు, నియామకాలు, ఎన్నికలు... తాజా పరిణామాలపై దృష్టి సారిస్తే ఎక్కువ మార్కులు పొందవచ్చు.

ఫేజ్-1

ఫేజ్-1 ప్రతిభావంతులకే ఫేజ్-2లో అవకాశం ఉంటుంది. ఎంపికైన వారు నిర్దేశిత సెలక్షన్ కేంద్రాలకు ప్రవేశపత్రాలతోపాటు అవసరమైన సర్టిఫికెట్లు, వాటి నకళ్లు, ఫొటోలు, సామగ్రిని తీసుకెళ్లాలి. ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షల్లో భాగంగా 1.6 కి.మీ. దూరాన్ని పురుషులు 7, మహిళలు 8 నిమిషాల్లో చేరుకోవాలి. అలాగే పురుషులు ఒక్కోటీ నిమిషం వ్యవధిలో.. 10 బస్కీలు, 10 గుంజీలు, 20 స్క్వాట్స్ పూర్తిచేయాలి. మహిళలు 90 సెకన్లలో 10 గుంజీలు, నిమిషంలో 15 స్క్వాట్స్ చేయగలగాలి. వీటన్నింటిలోనూ అర్హత సాధించినవారికి అడాప్టబిలిటీ టెస్టు ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు. దీనిద్వారా అభ్యర్థి వాయుసేన ఉద్యోగం, వాతావరణానికి అలవాటు పడగలడా లేదా పరిశీలిస్తారు.

ఫేజ్-2

అడాప్టబిలిటీ టెస్టులో ఉత్తీర్ణత సాధించినవారిని వైద్య పరీక్షలు నిర్వహించి శిక్షణకు తీసుకుంటారు.

ఫేజ్-3

తాజా ఇంటర్న్‌షిప్‌లు

విజయవాడ, విశాఖపట్నంలలో

ఫీల్డ్ రిక్రూట్‌మెంట్ - ఆన్‌బోర్డింగ్
సంస్థ: అర్బన్ కంపెనీ
స్టైపెండ్: నెలకు రూ.20,000
దరఖాస్తు గడువు: జులై 25
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, మార్కెటింగ్ ఎంఎస్-ఎక్సెల్, ఆపరేషన్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/c6258e

వరంగల్, హన్మకొండ, కాజీపేట్‌లలో

కంప్యూటర్ ఆపరేషన్స్
సంస్థ: తుపెర టెక్నాలజీస్ ఎల్ఎల్పీ
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: జులై 27
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, లేబర్ లాస్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/627897

విజయవాడలో

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
సంస్థ: పింక్‌మూన్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జులై 27
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, హెచ్ఆర్ ఎనలిటిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/6651b6

చెన్నై, హైదరాబాద్, అమరావతి, బెంగళూరులలో

క్యాంపస్ అంబాసిడర్
సంస్థ: ఉబర్‌గ్రాడ్
స్టైపెండ్: ప్రతిభ ఆధారంగా
దరఖాస్తు గడువు: జులై 28
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, డిజిటల్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/fed06e

వర్క్ ఫ్రమ్ హోమ్

సైకాలజీ
సంస్థ: హ్యాపీమైండ్
స్టైపెండ్: నెలకు రూ.3,000-5,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
☛ internshala.com/i/a44b51

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
సంస్థ: యాప్‌న్యూరాన్ ఎల్ఎల్పీ
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, సేల్స్ అండ్ మార్కెటింగ్, సేల్స్‌ఫోర్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/daa2ea

మేటి మేనేజ్‌మెంట్‌కి జాట్ మార్గం!

దేశంలో మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశానికి ఎన్నో పరీక్షలున్నాయి. వాటిలో క్యాట్ తర్వాత ప్రాధాన్యమున్నది జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్టు (జాట్). దీన్ని జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, జంషెడ్‌పూర్ నిర్వహిస్తోంది. ఈ పరీక్ష స్కోరుతో దేశంలో 160 బిజినెస్ స్కూళ్లలో ఎంబీఏ/పీజీడీఎం కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చే విద్యా సంవత్సరంలో కోర్సుల్లో ప్రవేశానికి ఎక్స్ఏటీ-2024 ప్రకటన వెలువడింది!

భారత్‌లోని టాప్-10 బీ స్కూళ్లలో జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఎక్స్ఎల్ఆర్ఐ), జంషెడ్‌పూర్ ఒకటి. దీంతోపాటు జేవియర్ అనుబంధ సంస్థల్లో ఎంబీఏ/పీజీడీఎం కోర్సులో ప్రవేశానికి ఎక్స్ఏటీ ఏటా నిర్వహిస్తున్నారు. వివిధ ఐచ్ఛికాలతో ఇక్కడ మేనేజ్‌మెంట్ కోర్సులు లభిస్తున్నాయి. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌కు అత్యుత్తమ సంస్థగా ఎక్స్ఎల్ఆర్ఐని చెప్పుకోవచ్చు. దీనికి చెన్నై, ముంబై, బెంగళూరు, రాంచీ, భువనేశ్వర్, దిల్లీల్లో క్యాంపస్‌లు ఉన్నాయి. వీటిల్లో ప్రవేశం ఎక్స్ఏటీ స్కోరు, గ్రూప్ డిస్కుషన్, ఇంటర్వ్యూలతో లభిస్తుంది. ఇక్కడ చదువు పూర్తిచేసుకున్న విద్యార్థులు ప్రాంగణ నియామకాల్లో ఆకర్షణీయ వేతనాలతో బహుళ జాతి సంస్థల్లో కొలువులు సొంతం చేసుకుంటున్నారు.

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ప్రస్తుతం చివరి ఏడాది కోర్సులు చదువుతున్నవారూ దరఖాస్తు చేసుకోవచ్చు.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2100.
దరఖాస్తులకు చివరి తేదీ: నవంబరు 30
అడ్మిట్ కార్డులు: డిసెంబరు 20 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
పరీక్ష తేదీ: జనవరి 7 (ఆదివారం), 2024
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, కర్నూలు, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్.
వెబ్‌సైట్: https://xatonline.in/

ఇవీ కోర్సులు

పీజీడీఎం: బిజినెస్ మేనేజ్‌మెంట్ (బీఎం), హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (హెచ్ఆర్ఎం), జనరల్ మేనేజ్‌మెంట్(జీఎం), ఇన్నోవేషన్, ఆంత్రప్రెన్యూర్‌షిప్, వెంచర్ క్రియేషన్ (ఐఈవీ). వీటిని ఫుల్‌టైం రెసిడెన్షియల్ విధానంలో అందిస్తున్నారు. అలాగే పీజీ పూర్తిచేసుకున్నవారు, ప్రొఫెషనల్ కోర్సులు చదివినవాళ్లు, పని అనుభవం ఉన్నవారి కోసం ఫెలో ప్రోగ్రాం ఇన్ మేనేజ్‌మెంట్ (ఎఫ్పీఎం) కోర్సు నాలుగేళ్ల వ్యవధితో నడుపుతున్నారు. లాజిస్టిక్ సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్ అండ్ అనలిటిక్స్‌లో రెండేళ్ల కోర్సును అమెరికాలోని రట్జెర్స్ బిజినెస్ స్కూల్‌తో కలిసి అందిస్తున్నారు.

ప్రవేశం కల్పించే కొన్ని ప్రముఖ సంస్థలు

ఎక్స్ఎల్ఆర్ఐ, జంషెడ్‌పూర్; ఫ్లేమ్ యూనివర్సిటీ, పుణె; ఫోర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, న్యూదిల్లీ; గీతం యూనివర్సిటీ, విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు; గ్రేట్ లేక్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, చెన్నై; ఐఎఫ్ఎంఆర్, చిత్తూరు; ఐఐఆర్ఎం, హైదరాబాద్; ఐఎంటీ, హైదరాబాద్, నాగ్‌పుర్, ఘజియాబాద్, దుబాయ్; ఐఆర్ఎం, ఆనంద్; మైకా, అహ్మదాబాద్; నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంక్ మేనేజ్‌మెంట్, పుణె; పండిట్ దీన్ దయాళ్ పెట్రోలియం యూనివర్సిటీ, గాంధీనగర్; టీఏపాయ్, మణిపాల్; విట్, వెల్లూరు; విజ్ఞాన జ్యోతి, హైదరాబాద్.

ఆన్‌లైన్ పరీక్ష

ఆన్‌లైన్‌లో నిర్వహించే పరీక్షలో రెండు సెక్షన్లు ఉంటాయి. మొదటి సెక్షన్‌లో వెర్బల్ ఎబిలిటీ అండ్ లాజికల్ రీజనింగ్, డెసిషన్ మేకింగ్, క్వాంటిటేటివ్ ఎబిలిటీ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ విభాగాల నుంచి ప్రశ్నలు వస్తాయి. సెక్షన్ 2లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు అడుగుతారు. అలాగే వ్యాసం రాయాలి. సెక్షన్ల వారీ వ్యవధి నిబంధన లేదు. అభ్యర్థులు నచ్చిన సెక్షన్ నుంచి పరీక్ష ప్రారంభించుకోవచ్చు. ఒక విభాగం నుంచి మరో విభాగానికి వెళ్లిపోవచ్చు. పరీక్ష వ్యవధి 3:30 గంటలు. అన్ని ప్రశ్నలకు సమాన మార్కులు కేటాయిస్తారు. ప్రతి తప్పు జవాబుకూ పావు మార్కు తగ్గిస్తారు. జనరల్ నాలెడ్జ్ విభాగంలో రుణాత్మక మార్కులు లేవు. ఇందులో సాధించిన స్కోర్ గ్రూప్ డిస్కుషన్, ఇంటర్వ్యూలకు పరిగణనలోకి తీసుకోరు. ఎక్స్ఏటీ- 2023లో వెర్బల్ ఎబిలిటీ అండ్ లాజికల్ ఎబిలిటీలో 26, డెసిషన్ మేకింగ్ ఎబిలిటీలో 22, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్‌లో 28, జనరల్ నాలెడ్జ్ నుంచి 25 ప్రశ్నలు అడిగారు. పాత ప్రశ్నపత్రాలు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. అలాగే టాపర్స్ సూచనలూ అందుబాటులో ఉంచారు.

పర్యటనలంటే ఇష్టం...

ఇంటర్ (సీఈసీ) చదువుతున్నాను. వివిధ ప్రాంతాల్లో పర్యటించడం అంటే ఇష్టం. నా ఆసక్తికి తగ్గట్టుగా డిగ్రీలో ఏ సబ్జెక్టులు తీసుకోవాలి?
– అల్తాఫ్

■ వివిధ ప్రాంతాల్లో పర్యటించడమంటే ఇష్టం కాబట్టి మీరు డిగ్రీలో టూరిజం కోర్సు చదవండి. డిగ్రీ తరువాత టూరిజంలో పీజీ కూడా చేసి, ఆ రంగంలో కొలువు సంపాదిస్తే ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉంది. మీకు ఆసక్తి ఉంటే హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ చేస్తే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ హోటళ్లలో పనిచేసే అవకాశం కూడా ఉంటుంది.

షిప్‌లో షెఫ్‌గా చేరి సముద్రయానం కూడా చేయవచ్చు. డిగ్రీ, పీజీల్లో ఆర్కియాలజీ చదివి, ఆ రంగంలో ఉద్యోగం పొంది, పరిశోధనలో భాగంగా దేశవ్యాప్తంగా పర్యటించవచ్చు. ఇవే కాకుండా డిగ్రీ, పీజీల్లో ఆంత్రొపాలజీ, లింగ్విస్టిక్స్ లాంటి సబ్జెక్టులు చదివి, పరిశోధన రంగంలో ఉద్యోగం పొంది కూడా మీ కోర్కెను నెరవేర్చుకోవచ్చు. ఇంటర్ తరువాత ఏదైనా డిగ్రీ చేసి ఆర్మీ/ నేవీ/ఎయిర్ ఫోర్స్‌లో చేరి ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించవచ్చు. డిగ్రీ తరువాత బీఈడీ చేసి కేంద్రీయ విద్యాలయ, నవోదయ లాంటి పాఠశాలల్లో ఉద్యోగం పొందితే దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో ఉద్యోగం చేయొచ్చు. విదేశాల్లో ప్రముఖ యూనివర్సిటీల్లో పీజీ చేస్తే ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగావకాశాలు ఉంటాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,
కెరియర్ కౌన్సెలర్

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

1,876 ఎస్ఐ ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్... దిల్లీ పోలీసు, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్)లో సబ్-ఇన్‌స్పెక్టర్ నియామక పరీక్ష-2023 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.
1. సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, ఎస్ఎస్బీ)లో సబ్-ఇన్‌స్పెక్టర్ (జీడీ): 1714
2. దిల్లీ పోలీసు విభాగంలో సబ్-ఇన్‌స్పెక్టర్ (ఎగ్జిక్యూటివ్)- పురుషులు/ మహిళలు: 162

మొత్తం పోస్టులు: 1,876.
అర్హత: గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్ డిగ్రీతో పాటు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు.
వయసు: 01.08.2023 నాటికి 20-25 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: సీబీటీ రాత పరీక్ష, శారీరక దార్ఢ్య పరీక్ష (పీఈటీ)/ ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (సీఎస్టీ), డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ తదితరాల ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు/ ఎక్స్-సర్వీస్‌మెన్‌కు ఫీజు మినహాయింపు.
దరఖాస్తుకు చివరి తేదీ: 15.08.2023.
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, నెల్లూరు.
వెబ్‌సైట్: https://ssc.nic.in/

ప్రవేశాలు

డిప్లొమా ఇన్ యోగా సైన్స్

న్యూదిల్లీలోని మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా 2023-24 విద్యా సంవత్సరానికి డిప్లొమా ఇన్ యోగా సైన్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
మొత్తం సీట్లు: 75
వ్యవధి: ఒక సంవత్సరం.
బోధనా మాధ్యమం: హిందీ/ ఇంగ్లిష్.
అర్హత: 50 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ.
వయసు: పరిమితి లేదు.
ఎంపిక: ప్రవేశ పరీక్ష ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.1000.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 04.08.2023.
ప్రవేశ పరీక్ష తేదీ: 13.08.2023.
వెబ్‌సైట్: http://www.yogamdniy.nic.in/

తెలంగాణలో ఐటీఐ కోర్సు అడ్మిషన్లు

తెలంగాణ ప్రభుత్వం, ఉపాధి-శిక్షణ కమిషనర్, హైదరాబాద్ రాష్ట్రంలోని ప్రభుత్వ/ ప్రైవేటు ఐటీఐల్లో రెండో విడత ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
ట్రేడ్: కార్పెంటర్, సీవోపీఏ, డ్రాఫ్ట్స్‌మ్యాన్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఫౌండ్రీమ్యాన్, మెషినిస్ట్, ప్లంబర్, టర్నర్, వెల్డర్, వైర్‌మ్యాన్ తదితరాలు.
అర్హత: 8వ తరగతి, 10వ తరగతి.
వయసు: 14 ఏళ్లు నిండి ఉండాలి.
సీటు కేటాయింపు: అకడమిక్ మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా.
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో వ్యక్తిగత, విద్యార్హతతో పాటు ఐటీఐ/ ట్రేడ్ వివరాలను ప్రాధాన్య క్రమంలో నమోదు చేసుకోవాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-07-2023.
వెబ్‌సైట్: http://iti.telangana.gov.in/

మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ప్రోగ్రామ్

హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ జేఎన్ఏఎఫ్ఏయూ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ప్రోగ్రామ్ (ఫుల్ టైం- సెల్ఫ్ ఫైనాన్స్) ప్రవేశాల నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.
1. ఎంఎఫ్ఏ (అప్లైడ్ ఆర్ట్ అండ్ విజువల్ కమ్యూనికేషన్): 20 సీట్లు
2. ఎంఎఫ్ఏ (పెయింటింగ్ అండ్ విజువల్ కమ్యూనికేషన్): 15 సీట్లు
3. ఎంఎఫ్ఏ (ఫొటోగ్రఫీ అండ్ మీడియా కమ్యూనికేషన్): 15 సీట్లు
4. ఎంఎఫ్ఏ (స్కల్ప్చర్): 06 సీట్లు

అర్హత: సంబంధిత విభాగంలో బీఎఫ్ఏ.
ప్రోగ్రాం వ్యవధి: రెండేళ్లు.
సీటు కేటాయింపు: ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000 (ఎస్సీ, ఎస్టీలకు రూ.1000).
దరఖాస్తుకు చివరి తేదీ: 11-08-2023.
వెబ్‌సైట్: www.jnafau.ac.in

Staff Selection Commission & Bank Jobs
పరీక్షల ప్రత్యేకం
ఈనాడు ప్రతి